శ్మశానవాటికలో రేకులషెడ్ తొలగింపు

కొండాపూర్, జులై 1 : కొండాపూర్ డివిజన్, ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో ఉన్న హిందూ శ్మశాన వాటిక కబ్జాపై 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో వచ్చిన 'శ్మశానాన్నీ వదల్లేదు...!' కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. సోమవారం అధికారులు.. కబ్జా చేసి నిర్మించిన రేకుల షెడ్‌ను తొలగించారు. హిందూ శ్మశానం కోసం కేటాయించిన 1.5 ఎకరాల స్థలంలో దాదాపు 500ల గజాల స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేసి రాత్రికి రాత్రే రేకుల షెడ్‌ను నిర్మించారు. ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

భరోసా కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న డీసీపీ కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 1 : ప్రజలకు సుస్థిరమైన సేవలను అందిస్తూనే శాంతియుతమైన సమాజాన్ని నిర్మించేందుకు కొత్త చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి సూచించారు. సోమవారం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కేసుల వివరాలను, భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు న్యాయ సలహాలతో పాటు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులకు వివిధ సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్, ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, ధర్మేశ్, రాంనారాయణ, సురేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మూసాపేట, జూలై 1: వర్షాకాలంలో పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం మూసాపేట డివిజన్, శక్తినగర్‌లోని కమ్యూనిటీ హాల్, రామారావునగర్ కాలనీ నుంచి స్నేహపురి కాలనీ వరకు జరుగుతున్న నాలా పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, జీహెచ్ఎంసీ, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి.. స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోతీనగర్ వార్డు కార్యాలయంలో అధికారులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... శక్తినగర్‌లోని పార్కు, కమ్యూనిటీ హాల్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. స్నేహపురి కాలనీలోని నాలా పనులు జాప్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పనులన్నీ పూర్తైతే డ్రైనేజీ సమస్యలన్నీ తీరుతాయన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో భూగర్భ డ్రైనేజీలు పొంగిపొర్లడంతో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రమేశ్, డీఈ శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, వివిధ విభాగాల అధికారులు, కాలనీ, బస్తీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

స్పోర్ట్స్ అండ్ కేఫ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, సత్యనారాయణ

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 1 : యువత క్రీడలు, వ్యాయామంపై దృష్టిసారించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి బాలకృష్ణా నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీ1స్పోర్ట్స్ అండ్ కేఫ్‌లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి తరం యువత సెల్‌ఫోన్‌కు బానీసలవు తున్నారని, క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకుని రాష్ట్రానికి, దేశానికి సేవలందించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకుడు దేవానంద్, వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, అంబాటి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నీసీరోడ్డు పనుల శంకుస్థాపనలో కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ , తదితరులు

దుండిగల్, జూలై 1: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి,26వ వార్డు, మల్లంపేట్‌లోని కేవీఆర్ వ్యాలీ కాలనీలో రూ. 25లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో పర్యటిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నిరంతరాయంగా పనిచేస్తున్నామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, సభ్యులు సురేశ్, లక్ష్మీనారాయణ, సునీల్ కుమార్, ఉదయ్, కృష్ణారావు, మహేశ్, వెంకట్, దినకర్, కిరణ్‌రెడ్డి, ప్రభాకర్, బాలాజీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అగ్రగామిగా రియల్ రంగం

నా రెడ్‌కో కూకట్‌పల్లి జోన్ నూతన కార్యవర్గంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూలై 1: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ రంగం దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం నా రెడ్ కో కూకట్‌పల్లి జోన్ నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా నా రెడ్ కో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మేక శశిరాంప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యావత్ ప్రపంచ దేశాల్లో తెలంగాణ రాష్ట్రం రియల్ రంగంలో ఎనలేని గుర్తింపును పొందిందని, అదే ఫలితంగా పెద్దపెద్ద పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, సత్ఫలితంగా భూముల రేట్లు అమాంతం పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో నా రెడ్ కో కూకట్‌పల్లి జోనల్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మక్కెన వెంకటేశ్వరావు, ముఖ్య సలహాదారులు జి.రామస్వామి, ప్రధాన కార్యదర్శి టి.భాస్కరరావు, సంయుక్త కార్యదర్శి వై.సుశీల్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కె.వెంకట్‌రావు, కోశాధికారి పీవీకే భగవాన్, సభ్యులు సుబ్బారావు, ఎం.సుధాకర్ రెడ్డి, పి.ప్రభాకర్‌రెడ్డి, డి.వెంకటేశ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మధురానగర్ ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్‌రావు, కమిటీ సభ్యులు తుల్జా భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించిన కత్తిని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు బహూకరించారు.

సంక్షేమ సంఘాలు అభివృద్ధి కోసం పనిచేయాలి..

జగద్గిరిగుట్ట, జూలై 1: సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీ అభివృద్ధికోసం పనిచేయాలని కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస నగర్ అధ్యక్షుడు ప్రకాశ్ తోపాటు నూతనకార్యవర్గం సోమవారం ఏర్పాటుకాగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంతోశ్‌కుమార్, ఖలీల్, ఖయ్యూం, గోవర్ధన్ పాల్గొన్నారు.



శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారికి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

కమనీయం..శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 1 : కేపీహెచ్‌బీ కాలనీలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివ్వారి కల్యాణ వేడుకలు కమనీయంగా జరిగాయి. కేపీహెచ్‌బీ కాలనీ 1,2వ ఫేజ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఏకత్రింశతి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం వేంకటేశ్వర స్వామివారు, పద్మావతి, అండాళ్, సరస్వతి అమ్మవార్లకు, శ్రీలక్ష్మీ గణపతికి, ప్రసన్న ఆంజనేయస్వామికి , గోవిందరాజు స్వామికి , వరహాస్వామములకు విశేష పూజలు జరిగాయి. శ్రీ పద్మావతి అలర్‌మేల్ మం గతాయార్ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామికి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజుస్వామికి ఏకకాలంలో కల్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి.

పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

మేడ్చల్ డీఈఓకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

డీఈవో విజయకుమారికి వినతి పత్రం అందజేస్తున్న మేడ్చల్ జిల్లా ప్రతినిధుల బృందం

దుండిగల్, జూలై 1: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, చాలీ చాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జిల్లాలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేటర్ స్కూళ్లల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా ప్రతినిధి బృందం సోమవారం డీఈఓ విజయ కుమారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది, క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, జిల్లాలో చాలా మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ పిల్లలను చదివించుకోలేక పోతున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని, జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని కోరారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డీఈఓను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లాకు చెందిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవి, జిల్లా కోశాధికారి అశోక్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ పద్మారెడ్డి, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు, ప్రచార కార్యదర్శి కుమార్ ఉన్నారు.

అర్హులైన రైతులకే రైతు బంధు ఇవ్వాలి..

కుత్బుల్లాపూర్, జూలై 1: తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పంట సహాయం కోసం ఇస్తున్న రైతుబంధును సాగుచేసే అర్హులైన రైతులకే ఇచ్చేలా ప్రభుత్వం దృష్టి సారించాలని దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) చైర్మన్ గరిశె నరేందర్‌రాజు అన్నారు. రాష్ట్రంలో రైతుబంధు అమలు విధానంపై దిశానిర్దేశం కోసం వేసిన ప్రత్యేక సూచనల అభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం దూలపల్లి పీఏసీఎస్ కార్యాల యంలో జిల్లా వ్యవసాయాధికారి మేరి, సహకార శాఖ అధికారి ఆంజనేయులు నేతృత్వంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు అభిప్రాయ సేకరణలో భాగంగా నేరుగా సాగు చేసుకునే రైతాంగానికి మాత్రమే 5 నుండి 10 ఎకరాల వరకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ఇవ్వరాదని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఈఓ కృష్ణ, సంఘం డైరెక్టర్లు మధుసూదన్, బి.సత్యనారాయణ, మల్లేశ్, కృష్ణ, మాధవ్ రావు, ఎ.సత్యనారాయణ, డి.నరేందర్, సావిత్రి, సిహెచ్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ ..

కుత్బుల్లాపూర్, జూలై 1: కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై ఫిర్యాదులు ప్రజల నుంచి వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా జంట సర్కిళ్లలో 22 సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు ఉపకమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహాలు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులపై ఆయా సెక్షన్లలో అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

కుత్బుల్లాపూర్, జూలై 1 : దేశ ప్రధాని నరేంద్రమోడీ మన్ కి బాత్ సందర్భంగా దేశ ప్రజలకు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సమాజ సేవలో భాగస్వాములు కావాలని బీజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దబుద్దుల సతీశ్‌సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం కొంపల్లిలో మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా మంగేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయనతో పాటు జాతీయ నాయకుడు మల్లారెడ్డి మాట్లాడారు. తల్లిపై ప్రేమతో ఒక మొక్కను నాటాలని, జూలై 3న స్వచ్ఛ భారత్‌లో భాగంగా మన ప్రాంతంలోని చెరువులు, కుంటలను శుద్ధి చేయాలని, 6న బీజేపీ సిద్ధాంతకర్త శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కో–కన్వీనర్ ప్రసన్న, జిల్లా కార్యదర్శి విగ్నేశ్వర్, రాష్ట్ర నాయకులు రఘుపతి, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది ..

శేరిలింగంపల్లి, జూలై 1 : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. సోమవారం రాయదుర్గం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష ఉపాధ్యాయులు కె.బాలయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే తాజ్, విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణ యాదవ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సూరారంలో ప్రపంచ కప్ విజయోత్సవ ర్యాలీ..

ఇండియా క్రికెట్ టీమ్ 20టీ ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో సోమవారం సూరారం వెంకట్రామ్‌నగర్‌లోని నార్త్‌సిటీ స్కూల్ విద్యార్థులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులంతా ర్యాలీ నిర్వహిస్తూ .. కేరింతలతో మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. *–దుండిగల్, జూలై 1*

బాధ్యతల స్వీకరణ..

సూరారం సీఐ భరత్‌కుమార్

దుండిగల్, జూలై 1: సైబరాబాద్ కమిషనరేట్, మేడ్చల్ జోన్ పరిధిలోని సూరారం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓగా ఎస్.భరత్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీఎస్ పరిధిలో శాంతిబద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు.

జీడిమెట్ల సీఐగా మల్లేశ్ ..

జీడిమెట్ల, జూలై 1 : జీడిమెట్ల సీఐగా గడ్డం మల్లేశ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావు సైబరాబాద్ సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీపై వెళ్ళారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన మల్లేశ్‌కు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మియాపూర్ , జూలై 1 : పరిసరాల పరిశుభ్రతతోనే దోమల వ్యాప్తిని నిరోధించవచ్చు నని ఇందుకోసం ప్రజలు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ పిలుపునిచ్చా రు. దోమల వ్యాప్తి నిరోధానికి ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యం లో తగు చర్యలు చేపడుతున్నామన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువులో యంత్రం సాయంతో గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియను కార్పొరేటర్ సోమవారం పరిశీలించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ.. గుర్రపు డెక్కతో దోమల బెడదపై ప్రజల వినతి మేరకు తొలగింపును చేపడుతున్నట్లు తెలిపారు. నివాస పరిసరాల్లో వర్షపునీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, వ్యర్థాలను నాలాలు, చెరువుల్లో పడేయవద్దని వెంకటేశ్ గౌడ్ కోరారు. ఇంటి వద్దే తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్, బాలస్వామి, రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేస్తాం..

జిల్లా సహకార సంఘం అధికారి రాజేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి

దుండిగల్,జూలై 1: రైతుబంధు పర్తింపు విషయంలో రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా సహకార సంఘం అధికారి రాజేందర్‌రెడ్డి అన్నారు. గండిమైసమ్మ–దుండిగల్ మండలం, బౌరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) కార్యాలయంలో సోమవారం బౌరంపేట్ పీఏసీఎస్ అధ్యక్షుడు మిద్దెల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుబంధు పథకంపై రైతులతో సంఘం సభ్యుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొందరు రైతులు 5 ఎకరాల వరకు మాత్రమే రైతుబంధును వర్తింపజేయాలని కోరగా, మరికొందరు 10ఎకరాల వరకు అందజేయాలని తెలిపారన్నారు. ఇంకొందరు కేవలం సాగుచేసిన భూములకు మాత్రమే రైతుబంధును ఇవ్వాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల అభిప్రాయాలను రికార్డు చేశామని, దీనిని ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అంతకు ముందు పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తమ అభిప్రాయాలను నిర్మోహమాటంగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మాధవరెడ్డి, సంఘం ఉపాధ్యక్షుడు నల్తూరి కృష్ణ, డైరెక్టర్లు అనబోయిన వెంకటేశ్, ఈదులకంటి యాదయ్య, కొత్త పేట శ్రీనివాస్, ఎస్.భీమ్‌రెడ్డి, వెంకట్రామ్ పద్మావతి, సీఎచ్ మహిపాల్‌రెడ్డి, కిష్టయ్య,అర్కల జీతయ్య, పోచమ్మ, డి.ఇంద్రసేనారెడ్డి, కొర్ర మోహన్‌నాయక్, పి.శ్రీనివాస్ యాదవ్, సంఘ కార్యదర్శి సయ్యద్ అసదుల్లాతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 విద్యాసంవత్సర పూర్వవిద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు.. పరస్పరం ఆత్మీయంగా పలకరించుకొని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మి, గిరిజ, వసంత, వర్ణమాల, ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య..

జగద్గిరిగుట్ట, జూలై 1: ఆర్థిక సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ వివరాల మేరకు .. ఆస్‌బెస్టాస్ కాలనీలో దిలావర్(31)కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. ఇటీవల వ్యాపారంలో నష్టాలు రావడంతో మనస్తాపంగా ఉంటున్నాడు. ఈనేపథ్యంలో ఆదివారం ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్పాడ్డాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా..

బాలానగర్, జూలై 1 : హనుమాన్ ఆలయాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ప్రభాకర్‌రెడ్డినగర్‌లో నిర్మించదలచిన హనుమాన్ దేవాలయానికి స్లాబ్ ఖర్చులు ఇవ్వాలని కార్పొరేటర్‌ను స్థాని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. స్పందించిన ఆయన స్లాబ్ ఖర్చు పూర్తిగా తాను వెచ్చిస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చి పనులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ..ఆలయాల అభివృద్ధికి భక్తితో ముందుకు వచ్చి ఇష్టంగా సహకారం అందిస్తున్నానని పేర్కొన్నారు. భక్తులెవరైనా ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలనుకునే వారు అసోసియేషన్ సభ్యులను సంప్రదించాలని సూచించారు. సాగర్, రాంరెడ్డి, దత్తు, విష్ణు ముదిరాజ్, రాజ్‌కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజే రావు

కొండాపూర్, జూలై 1 : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ బీజే రావు ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో ఉత్తమ వైద్య సేవలందిస్తున్న 30 మందిని డాక్టర్ బీసీ రాయ్ పురస్కారాలతో సత్కరించారు. దీంతో పాటుగా హాస్య బ్రహ్మ శంకరనారాయణ రచించిన 'డాక్టర్ శతకం' గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీయూ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కెప్టెన్ రవీంద్ర కుమార్, వర్సిటీ అధ్యాపకులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.

- జగద్గిరిగుట్ట, జూలై1 : అనారోగ్యం, ప్రాణాపాయంలో సేవలందించే వైద్యవృత్తి గొప్పదని పలువురు అన్నారు. దన్వంతరి అనుభవవైద్యుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్టలో డాక్టర్స్‌డే నిర్వహించారు. అతిథులుగా కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణలు హాజరై కేక్ కట్‌చేసి పంచారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీలు శోభన్, రాము, బాబు, శ్రీనివాస్, రవికుమార్ , విష్ణువర్ధన